Namasthe Telangana 01- 06/04/19

# తరుణి స్టేషన్‌లో 60 రోజుల ఎగ్జిబిషన్

## ▫ మహిళా సాధికారత, సమానత్వం కోసం మెట్రో కృషి

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్ మెట్రోరైలు సంస్థ మహిళలకు పెద్దపీట వేస్తున్నది. ప్రయాణంలో ప్రతీ రైల్లో మహిళా కోచ్‌ను ఏర్పాటు చేసిన మెట్రో ,మహిళలకు గౌవర సూచకంగా మధురానగర్ స్టేషన్‌కు తరుణి స్టేషన్‌గా నామకరణం చేశారు. మహిళా సాధికారత విషయంలో తనవంతు పాత్ర పోషిస్తూ..లింగవివక్షకు వ్యతిరేకంగా మహిళా శక్తిని ప్రపంచానికి తెలియచేసేందుకు ప్రయత్నం చేస్తున్నది. అందులోభాగంగా కారిడార్3లోని అమీర్‌పేట్ నుంచి హైటెక్‌సిటీకి వెళ్లే మార్గంలోని తరుణి మధురానగర్‌లో మెట్రో స్టేషన్‌లో 60 రోజులపాటు మహిళా ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు.

ఇప్పటికే మధురానగర్ స్టేషన్‌ను తరిణి స్టేషన్‌గా మార్చిన మెట్రోరైలు అధికారులు ఈ స్టేషన్‌ను పూర్తిగా మహిళా ఉద్యోగులకే అప్పగించి నిర్వర్తిస్తున్నారు. ఈ నెల రెండవ వా రం నుండి నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌లో కేవలం మహిళలచే నిర్వహించబడుతున్న వ్యాపారాలచే ఇక్కడ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. స్టేషన్ అవరణలో రెండెకరాల స్థలం ఉందని ఇందులో 150 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహి ళా లోకానికి అత్యున్నత గౌరవం లభించేలా ఆన్‌లైన్ స్లోగన్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత, జెండర్ ఈక్విటీకీ సంబంధించి స్లోగన్‌లను వెబ్‌సైట్ https;/ /hmrl.co.in కు సబ్‌మిట్ చేయాలని సూచించారు. అంతేకాకుండా పిల్లలకు పేయింటింగ్, డ్రాయింగ్, వ్యాసరచన, ఉపన్యాస, సంగీత పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మహిళలకు రంగోలి, కుకింగ్ , ఇతర కళల్లో కాంపిటేషన్ ఉంటాయన్నారు. బెంగాళీ, తమిళ్, మలయాళీ, గుజరాత్, మరాఠి, రాజస్థానీ, ఉత్తర భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల మీద దృష్టి సారించినట్లు మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఎగ్జిబిషన్‌లో స్టాల్స్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి కలిగిన వారు ఎస్టేట్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ మజీద్ 7702800944 నంబరుతోపాటు మెట్రోరైలు జీఎం బీఎన్ రాజేశ్వర్ 8008456866 నంబరును సంప్రదించగలరని కోరారు.